తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
02.03.2025
పేజీలు : 08
Follow :



# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

- విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ మోడల్ వార్డులను తయారు చేయాలి
- నూతన మున్సిపల్ చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి..
- నూతన గ్రూప్-4 సిబ్బందికి నిర్వహించిన శిక్షణలో కలెక్టర్ కోయ శ్రీహర్ష..




**గోదావరిఖని, జనంసాక్షి:** విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ మన పరిధిలోని వార్డులను మోడల్ వార్డులుగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం ఎన్టిపిసిలోని మిలీనియం ఆడిటోరియంలో నూతనంగా గ్రూప్ 4 ద్వారా ఎంపికైన వార్డ్ అధికారులు జూనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అకౌంట్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, తెలంగాణ మున్సిపల్ చట్టంపై నూతనంగా ఎంపికైన వార్డు అధికారులు, ఇతర గ్రూప్ 4 ఉద్యోగులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వార్డులో పారిశుధ్య పనులను ప్రతి రోజు పర్యవేక్షించాలని, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన

మిగతా 2లో..

## చదువుతోపాటు సమాంతరంగా

# విద్యార్థులకు ఫిజికల్ ఫిట్నెస్

### కామారెడ్డి జిల్లా ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి1 (జనంసాక్షి):** చదువుతో పాటు విద్యార్థులకు ఫిజికల్ ఫిట్నెస్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రాత్రి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో బస చేసిన కలెక్టర్ శనివారం ఉదయం 6 గంటలకు యోగా చేస్తున్న విద్యార్థులతో పాటు కలెక్టర్ పాల్గొన్నారు. ప్రతీ రోజూ విద్యార్థులకు యోగా, వివిధ గేమ్స్ ఆడించాలని సూచించారు. కలెక్టర్ తో పాటు ప్రిన్సిపాల్ రఘు ఉన్నారు.

**పారిశుధ్య కార్యక్రమాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్**

బిక్కనూర్ లో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి, ప్రతీ రోజూ గ్రామంలోని చెత్తను సేకరించాలని, అదేవిధంగా ఇంటింటి చెత్తను తడి పొడి విడివిడిగా సేకరించాలని, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని, ముఖ్యంగా జాతీయ రహదారి వెంబడి ఉన్న డాబా హోటల్ వద్ద చెత్తను తొలగించాలని తెలిపారు. రోడ్డు పక్కన చెట్లకు కలెక్టర్ నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివ ప్రసాద్, ఎంపీడీఓ రాజ్ కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలి**

పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం ఉదయం పట్టణంలోని హైదరాబాద్ రోడ్, నిజాంసాగర్ రోడ్ ప్రాంతాలలో

మిగతా 2లో..



# ఆర్‌జీ-1లో 110శాతం బొగ్గు ఉత్పత్తి

ఉత్పాదకత, రక్షణతో
కూడిన ఉత్పత్తి తీయాలి

జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్..

గోదావరిఖని, జనంసాక్షి: సింగరేణి రామగుండం ఏరియా-1 జీఎం డి.లలిత్‌కుమార్ ఉత్పత్తి, ఉత్పాదకత ఆర్‌జీ-1 ఏరియాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జీఎం డి.లలిత్‌కుమార్ మాట్లాడారు. ఆర్‌జీ-1 ఏరియాలో ఫిబ్రవరి మాసంలో 3,84,800 బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 4,22,869 టన్నులతో 110శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు. ఉద్యోగులు, అధికారులు కలిసికట్టుగా రక్షణతో పనిచేసి 110 శాతం ఉత్పత్తి సాధించడం పట్ల జీఎం అభినందించారు. అదే విధంగా తేది. 28.02.2025 నాటికి ఈ సంవత్సరంకు గాను 44,92,400 ఉత్పత్తి లక్ష్యంకు గాను 42,21,765 టన్నులతో 94 శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు. సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బాలరాం ఇచ్చిన స్ఫూర్తితో ఈ నెల 15వ తారీఖున సింగరేణి బిగ్ బాస్ కార్మిక చైతన్య యాత్ర జరిగిన సంగతి అందరికి తెలిసిందేనన్నారు. ఈ చైతన్యయాత్ర సందర్భంగా జీడీకే. 11వ గని ఉద్యోగులను ఉత్పత్తి.. ఉత్పాదకత, రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని చైర్మన్ దిశానిర్దేశం చేశారు. వారం రోజుల లోపే తగిన ఫలితం లభించిందని పేర్కొన్నారు. ఒక్కరోజు (19-2-25) 2800 టన్నుల రోజు వారీ బొగ్గు ఉత్పత్తి లక్యానికిగాను రికార్డు స్థాయిలో 5600 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి రికార్డ్ సృష్టించారు. అదే స్ఫూర్తితో సిఎస్‌పిలో ఒక్కరోజు 4 నుండి 5 రేకులను చేస్తున్నామని జిఎం తెలిపారు.

మిగతా 2లో..

# నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

### టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,మార్చి 01(జనంసాక్షి) : పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, పాఠశాలల మరమ్మతు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ ఏప్రిల్ లోపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ కింద మంజూరు చేసిన సి సి రోడ్డు నిర్మాణ పనులను మార్చి 15 లోగా పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం అవుతున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు ప్రారంభించిన టువంటి నైపుణ్యాభివృద్ధి కేంద్రం టాస్క్ ద్వారా వివిధ కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. వెబ్ అప్లికేషన్స్, జావా ప్రోగ్రామింగ్, పైతాన్ ప్రోగ్రామింగ్, సి ప్రోగ్రాం సి ప్లస్ ప్రోగ్రామింగ్ టాటా ప్లస్ ప్రోగ్రామింగ్, అర్థమెటిక్ అండ్ రీజనింగ్, ప్రజెంటేషన్ స్కిల్స్,

మిగతా 2లో..



## రైతులకు భీమా కల్పించలేని వ్యవసాయ కమిషనర్‌ను

# విధుల నుండి తొలగించాలి

రైతు దేవేందర్ కుటుంబానికి
రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
బిజెపి కిసాన్ మోర్చా
రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**కరీంనగర్ బ్యూరో/ చొప్పదండి(జనంసాక్షి) :** ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన చొప్పదండి మండలం భూపలపట్నం గ్రామానికి చెందిన రైతు గుఱ్ఱం దేవేందర్ రెడ్డి కి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో శనివారం రోజున జరిగిన విలేకరుల సమావేశంలో సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... రైతు గుర్రం దేవేందర్ రెడ్డి కి 2022 లోనే పట్టాదారు పాస్ బుక్ జారీ అయినప్పటికీ రైతు బీమా పథకంలో అతని పేరు నమోదు కాలేదని , ఇన్నేళ్లుగా అతని పేరు బీమా పథకంలో నమోదు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. బీమా లేని కారణంగా మృతుడు దేవేందర్ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. ఆపదలో రైతు కుటుంబాలను ఆదుకునేందుకు ఉద్దేశించిన రైతు భీమాపథకం పరిహారంఅందక నేడు అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు. రైతు బీమా భీమా నమోదు చేయించని సంబంధిత అధికారుల, ప్రభుత్వ వైఫల్యానికి భాధ్యత వహించి స్థానిక చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం రైతు కుటుంబానికి ఐదులక్షల ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగి రైతు బీమా లో

మిగతా 2లో..


# విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ మోడల్ వార్డులను తయారు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- నూతన గ్రూప్ 4 సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి,మార్చి 01(జనంసాక్షి) : విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ మన పరిధిలోని వార్డులను మోడల్ వార్డులుగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం ఎన్టిపిసి లోని మిలీనియం ఆడిటోరియం లో నూతనంగా గ్రూప్ 4 ద్వారా ఎంపికైన వార్డ్ అధికారులు జూనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అకౌంట్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ మున్సిపల్ చట్టం పై నూతనంగా ఎంపికైన వార్డు అధికారులు, ఇతర గ్రూప్ 4 ఉద్యోగులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.వార్డులో పారిశుధ్య పనులను ప్రతి రోజు పర్యవేక్షించాలని, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, త్రాగు నీటి సరఫరా, వివిధ రకాల సేవలు ప్రజలకు త్వరితగతిన అందేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణంలో గ్రీనరీ పెరిగేందుకు అవసరమైన చర్యలు పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ ప్లేసెస్ లో పారిశుధ్యం పకడ్బందీగా ఉండేలా చూడాలని, రోడ్లపై ఎక్కడ చెత్త ప్లాస్టిక్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు. వార్డులలో చేపట్టే అభివృద్ధి పనులలో నాణ్యత తగ్గకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బీజేవైఎం నూతన కార్యవర్గం

**కోనరావుపేట(జనంసాక్షి):** కోనరావుపేట బీజేవైఎంలో మండల నూతన కార్యవర్గంలో పలు బాధ్యతల నియామకం జరిగింది. సహచర భారతీయ జనతా పార్టీ మండల స్థాయి కార్యకర్తలను కలుపుకొని బీజేవైంఎ అధ్యక్షుడు చల్ల జితేందర్ రెడ్డి మండల కమిటీలో వివిధ బాధ్యతలు నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు. బీజేవైంఎ మండల ఉపాధ్యక్షులుగా అన్నబోయిన అభిషేక్, ఉరడి మధు యాదవ్, మండల కార్యదర్శులుగా ఫుల్కం ప్రశాంత్, ఐటీసెల్ కో కన్వీనర్ మోగిలిపాలెం గణేష్‌లను నియమించారు. రాష్ట్ర,జిల్లా పార్టీ సూచనలతో,మండల భాజపా అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ నాయకత్వంలో పార్టీ అభివృద్ధికై మండల ప్రజల సమస్యలపై విద్యారంగ సమస్యలపై,ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, క్రమ శిక్షణ కలిగిన కార్యకర్తలుగా,అందరిని సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని రానున్న స్థానిక ఎన్నికల్లో భాజపా విజయాలకు కీలక పాత్ర పోషించాలని కోరారు. నూతనంగా బాధ్యతల్లో నియామితులైన శుభాకాంక్షలు తెలిపారు.

## భారతీయ సాంస్కృతిక చరిత్రను ప్రతీవిద్యార్థి తెలుసుకోవాలి

**- రామాయణంపై పోటీలు**

**-విశ్వహిందూ పరిషత్ జిల్లాకార్యదర్శి సత్యం**

పెద్దపల్లి,మార్చి 01(జనంసాక్షి) : అత్యంత పురాతనమైన భారతీయ సాంస్కృతిక చరిత్రను ప్రతీ విద్యార్థి తెలుసుకోవాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని వైశ్య భవనులో రామాయణకావ్యంపై విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందించిన సత్యం మాట్లాడుతూ, హిందుత్వం అంటే మతం, మతవిశ్వాసం కాదని అది ఒక జీవన విధానం అని తెలిపారు. సనాతనం అంటే అంతం లేనిదని, సృష్టి ఉన్నంతకాలం హిందూధర్మం ఉంటుందని, ఇట్టి ధర్మాన్ని కాపాడటం కోసం ఎంతో మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలిపెట్టారని వివరించారు. తల్లిదండ్రులు రామాయణ, మహాభారత కథలను పిల్లలకు నేర్పించాలని, తద్వార హైందవ పరిరక్షణకు మార్గం లభిస్తుందని సత్యం విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన 173మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రఖండ సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవి కుమార్, నాయకులు రావికంటి మురళీమోహన్, మాతృశక్తి జిల్లా సంయోజక్ తారాబాయి, తదితరులు పాల్గొన్నారు.







## విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

పెద్దపల్లి,మార్చి 01(జనంసాక్షి) : విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లోజు రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం చేయూత అందించాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా నిరాదరణకు గురవుతున్న విశ్వబ్రాహ్మణుల సమస్యలో పరిష్కరించాలని కోరారు. అనంతరం పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షునిగా ముల్కల గోవర్ధన్ శాస్త్రి, పెద్దపల్లి యూత్ అధ్యక్షుని నియమించారు. సమావేశంలో రాజ్యలక్ష్మి, ప్రసాద్, ఆంజనేయులు, రాజేందర్, నర్సింహ చారి, సాయి చరణ్, వీరా చారి, వైకుంఠ చారి, శ్రీనివాస చారి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**సామాజిక సేవకుడు పైడి ఎల్లారెడ్డి జన్మదినం..**

## పండ్ల పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ



నాగిరెడ్డిపేట,మార్చి1 జనంసాక్షి...సామాజిక సేవకుడు,బిజెపి రాష్ట్ర నాయకులు,శాస్త్రజ్ఞులు పైడి ఎల్లారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో రోగులకు మండల మాజీ ఎంపీపీ దివిటి రాజదాస్ బిజెపి నాయకులతో కలిసి రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సామాజిక సేవకుడు పైడి ఎల్లారెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని మాజీ ఎంపీపీ దివిటి రాసుదాస్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి సృజన్ కుమార్,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల హనుమాన్లు,మాజీ ఎంపీటీసీ దేవిసింగ్,నాయకులు గోపాల్ రెడ్డి,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

ఇంటర్వ్యూ స్కిల్స్ ,టాలీ ,జిఎస్టి పై కోర్సులలో విద్యార్థులు ముఖ్యంగా ఇంజనీరింగ్ డిగ్రీ ఎంసీఏ పాలిటెక్నిక్ చదువుతున్న లేదా పూర్తి చేసిన విద్యార్థులు శిక్షణ తీసుకోవడానికి అర్హులని అన్నారు. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ఈ సెంటర్లోనే వివిధ బహుళ జాతి సంస్థల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు జాబ్ మేళా కూడా నిర్వహించడం జరుగుతుందని, ఇటీవల యాక్సిస్ బ్యాంక్ నిర్వహించిన జాబ్ మేళాలో మా సెంటర్లో శిక్షణ తీసుకున్న విద్యార్థులు భవాని రసజ్ఞ హేమంత్ లకు 2.4 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు లభించాయని టాస్క్ మేనేజర్ గంగ ప్రసాద్ తెలిపారు. ఔత్సాహికులైన నిరుద్యోగ విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు

## విద్యార్థులకు ఫిజికల్ ఫిట్నెస్ నిర్వహించాలి

మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. పట్టణంలో నిరంతర పారిశుధ్య పనులు నిర్వహించాలని, మురికి కాల్వలలో ఉన్న చెత్తను తొలగించాలని తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలు, చెట్లకు ప్రతీ రోజూ నీటిని ఫోయాలని తెలిపారు. అక్కడే ఉన్న పబ్లిక్ టాయిలెట్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డు వాకర్స్ కలెక్టర్ ను కలిసి హౌసింగ్ బోర్డు కాలనీ ని సందర్శించాలని, మొక్కలకు అవసరమైన నీటి సరఫరాకు బోర్ ను మరమ్మతు చేయించాలని కోరారు.మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు భీమా కల్పించలేని వ్యవసాయ కమిషనర్‌ను విధుల నుండి తొలగించాలి

నమోదు చేయించబడని రైతుల సంఖ్య ఏడున్నర లక్షలు గా ఉందని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయన్నారు. తెలంగాణ పల్లెల్లో ప్రతి గ్రామంలో సుమారు 50 నుంచి 100 మంది రైతులు రైతు బీమా పథకంలో నమోదు చేయబడలేదన్నారు. ఇలాంటి రైతులకు బీమా లేని కారణంగా ఆకస్మాత్తుగా వారు ఏదైనా ప్రమాదంలో చిక్కుకుంటే వాళ్ల కుటుంబాలకు ధిక్కెవరని ఆయన ప్రశ్నించారు. బడ్జెట్లో రైతు బీమాకు డబ్బులు కేటాయించామని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో అర్హత ఉన్న రైతులను కూడా నమోదు చేయడంలో అశ్రద్ధ , నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఏడున్నర లక్షల మంది రైతులను బీమా పథకంలో నమోదు చేయించకుండా వ్యవసాయ శాఖ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దీనికి బాధ్యత వహిస్తూ తెలంగాణ వ్యవసాయ కమిషనర్ ని వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ పనితీరు పట్ల అశ్రద్ధను చూపుతున్న ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు తొట్ల తిరుపతి, గుడిపాక సురేష్, ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య , భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగొని కిట్టు గౌడ్ , సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య , ఉకంటి నరసింహారెడ్డి, దామెర మధుసూదన్ రెడ్డి , వెంకటేష్ అఖిల్ గాండ్ల వేణు గోపాల్ , గోపు వెంకట్ రెడ్డి , శంకర్, దూస చిరంజీవి, టంగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌జీ-1లో 110-శాతం బొగ్గు ఉత్పత్తి..

రానున్న ఎండాకాలం దృష్ట్యా రామగుండం ఏరియాలోని సింగరేణి కాలనీలలో ఉద్యోగుల నివాసాలకు త్రాగు నీటి సమస్య తలెత్తే అవకాశాలు ఉన్నందున ఉద్యోగులు సహకరించి నీటిని పొదుపుగా వాడుకోవాలని జిఎం తెలిపారు.అదే విధంగా ప్రత్యామ్నాయ మార్గం కోసం మూసివేసిన మేడిపల్లి ఉపరితల గని క్వారీలో స్టోర్ అయిన నీటిని కాలనీలకు సరఫరా చేయుటకు అలోచనలు చేస్తున్నామని తెలిపారు. రానున్న వేసవి కాలంలో రామగుండం సింగరేణి కాలనిలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలను స్వయంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ గారితో కలిసి గోదావరి నదిని సందర్శించటం జరిగింది. సింగరేణి సంస్థ రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో సామాజిక భాద్యత స్వయం ఉపాధి కల్పనలో భాగంగా నిరుద్యోగ యువకులకు జీవనోపాధి కల్పించుటకు స్కిల్ డెవలప్ సెంటర్ తిలక్‌నగర్‌లో (ఆర్‌డీఎస్‌డీ) రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలఫ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ ద్వారా ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్ 1నెల రోజుల శిక్షణ పొందిన 30 అభ్యర్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరిగినది. సమాజంలో విద్యతో పాటు వృత్తి శిక్షణలో కూడా నేర్చుకున్న వారికి జీవితంలో ఇది ఎంతగానోతోడ్పాటుడుతుందని ఇట్టి సర్టిఫికెట్స్ పొందిన అభ్యర్థులు పలు పరిశ్రమలలో ఎక్కడైనా స్వంతగా యూనిట్స్ నెలకొల్పుకొని జీవనోపాది పొందుటకు అవకాశం కలదని జిఎం తెలిపారు.జి.డి.కే ఓసి-5 ల్యాండ్ ఇష్యూస్‌లలో సహకరిస్తున్న చుట్టు పక్కల గ్రామాల రైతులను జిఎం కృతజ్ఞతలు తెలిపారు. భూములకు సంబందించిన చెల్లింపులను చైర్మన్ దృష్టికి తిసుక వెళ్ళటం జరిగింది వారి చొరవతో త్వరలో పరిష్కారం అవుతుందని తెలిపారు.రామగుండం ఏరియాలోని నిరుద్యోగ యువకులు ఉద్యోగ అవకాశాలు లేదా ట్రైనింగ్ పొందుటకు ఆసక్తిగల వారు జివిటిసి నందు సంప్రదించవచ్చునని జిఎం తెలిపారు.ఆర్.జి 1 ఏరియాలో ఇప్పటి వరకు 1837 మంది ఉద్యోగులకు మెడికల్ ఇన్వాలిడేషన్ అవగా 1556 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించటం జరిగిందని. అదే విధంగా 141 మందికి 25 లక్షల చొప్పున లంసమ్ అమౌంట్ తీసుకోవటం జరిగిందని తెలిపారు, 14 మందికి ఎం.ఎం.సి ద్వారా నెలకు 26 వేల చొప్పున ఇవ్వటం జరిగింది. ఇప్పటి వరకు ఆర్.జి-1 ఏరియాలో మొత్తం 1711 మందికి లబ్ది చేకూరటం జరిగిందని జియం గారు తెలిపారు. సిపిఆర్‌ఎంఎస్ ద్వారా ఇప్పటి వరకు 6017 మందికి మెడికల్ కార్డ్ లను పదవి విరమణ పొందిన కార్మికులకు అందించటం జరిగిందని జీఎం తెలిపారు. వాటిలో 5806 మంది తమ కార్డులు రెన్యూవల్ చేసుకున్నారు.సమిష్టి కృషితో అందరం కలిసి కట్టుగా ఆర్.జి.1 ఏరియాకు నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాదించుకోవాలని.ఈ సంవత్సరం కంపెని నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తిని కలిసికట్టుగా, రక్షణతో ఉత్పత్తి చేసి కంపెని అభివృద్దిలో అందరం భాగాస్వాములం కావాలని జిఎం డి.లలిత్‌కుమార్ కోరారు.

# శ్రీచైతన్యలో ఘనంగా సైన్సు దినోత్సవం..



**గోదావరిఖని, జనంసాక్షి:**
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆర్ఎఫ్సీయల్ పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో సైన్సు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ఆర్ఎఫ్సీయల్ సీజీఎం ఉదయ్ రాజాన్హా చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థుల్లో అపారమైన శక్తి సామర్థ్యాలు ఉంటాయని ఉపాధ్యాయులు వారిలో దాగి ఉన్న మేధస్సును, సృజనాత్మకతను వెలికితీసే విధంగా ప్రతిభను గుర్తించి భవిష్యత్తుకు బంగారుబాట వేయాలని చెప్పారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ రవి ఇలాంటి వేడుకలు నిర్వహించటం ద్వారా విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలు వెలికివస్తాయని, భవిష్యత్తులో కొత్త ఆవిష్కరణలకు ఇవి ఎంతగానో దోహదపడతాయి అన్నారు. అనంతరం 'క్యాట్' పరీక్షలో అద్భుతమైన ప్రతిభకనబరచిన విద్యార్థులకు మెడల్స్..సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎఫసియల్ సంస్థ అధికారులు ఎస్ఎన్ సాహు, రమేష్ఠాకూర్, డీన్ రమేష్, 'సి'బ్యాచ్ బాధ్యులు, ప్రశాంతి, ఎ.ఓ.నరేంద్రకుమార్, ప్రవంతి అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు, పంపిణీ చేసిన యఫ్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి.

వీణవంక మార్చ్ 1 (జనం సాక్షి) వీణవంక మండల కేంద్రానికి చెందిన యఫ్ టీవీ అధినేత సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి ఇటీవల జరుపుకున్న పుట్టినరోజు పురస్కరించుకొని,తాళ్లపెల్లి కుమారస్వామి బ్రైట్ కోఆర్డినేటర్, దాసారపు లోకేష్,వంశీకృష్ణ,సోషల్ మీడియా ప్రతినిధులు అందరు కలిసి, జమ్మికుంట, ఇల్లంతకుంట,వీణవంక, కస్తూరిబా గురుకుల విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న,మూడు కస్తూరిబా విద్యాలయాలలో 150 మంది విద్యార్థినిలకు 150 పరీక్ష ప్యాడ్లు,300 పెన్నులను,కేజీబీవీ పాఠశాలలకు వెళ్లి పదవ తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్థులకు ఇట్టి వస్తువులను డొనేట్ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్దేశించి మాట్లాడుతూ పాడి ఉదయ్ నందన్ రెడ్డి పదవ తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్థినిలకు పరీక్ష సమయంలో విద్యార్థులు భయంగాని ఒత్తిడి తగ్గించుకొని పరీక్ష రాసి మంచి ర్యాంకులు సాధించాలని విద్యార్థులందరికీ అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పుమని తన అనుచరులతో సందేశం పంపించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు యఫ్ టీవీ అధినేత సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి కుమారస్వామి, దాసారపు లోకేష్,వంశీకృష్ణ,మంతెన శ్రీధర్,తొట్ల రాకేష్, మహంకాళి రాజు,కోరే రాకేష్, మరియు జమ్మికుంట,ఇల్లంతకుంట, వీణవంక,పాఠశాలాల ఎస్ఓలు, ఉపాధ్యాయులు విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ..

తంగళ్ళపల్లి, మార్చి 01.(జనం సాక్షి):తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామానికి చెందిన రాగుల దేవయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నెల రోజులపాటు కరీంనగర్ సర్కార్ దవాఖానలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నేత జూపల్లి రాజేశ్వర్ రావ్ పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని,సోషల్ మీడియా వేదికగా కలెక్ట్ చేసిన 12 వేల రూపాయల మొత్తాన్ని బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నేతలు మందాటి తిరుపతి యాదవ్,జూపల్లి రాజేశ్వర్ రావు లు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత పేద కుటుంబానికి సాయం అందించి అండగా నిలిచిన జూపల్లి రాజేశ్వర్ రావు,మందాటి తిరుపతి యాదవ్ లకు గ్రామస్తులు,నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు ఆత్మకూరి నాగరాజు,నక్క సురేష్,గాదం తిరుపతి,రాజు,కావటి మల్లేశం,గుండవేని మహేష్,ఆత్మకూరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా డార్విన్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం...

### అలరించిన విద్యార్థిని విద్యార్థుల ఆటపాటలు



చిగురుమామిడి, మార్చి 1(జనం సాక్షి):చిగురుమామిడి మండల కేంద్రంలోని డార్విన్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో విద్యార్థినీ విద్యార్థులు నృత్యాలతో, నాటికలతో అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సమ్మిరెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ పాఠశాల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేశామని, రానున్న రోజుల్లో ఇంకా మెరుగైన విద్యా విధానాలతో విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుధా రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శ



వీణవంక మార్చ్ 1(జనం సాక్షి) వీణవంక మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటిసి ఆనందం రాజమల్లయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని శనివారం రోజున హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతి గల కారణాలు కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ముసిపట్ల తిరుపతిరెడ్డి,కమలాపూర్ మాజీ జెడ్పీటిసి పుల్ల నవీన్ కుమార్, నాయకులు సత్యనారాయణ రావు,ఇంద్రసేనారెడ్డి, భానుచందర్,మధు,మహేష్, రాములు,తో పాటు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన ఐపీఎస్ విద్యార్థులు.



సుల్తానాబాద్,మార్చి 01(జనంసాక్షి) : ఇటీవల హైదరాబాదులో విశ్వం ఎడ్యూ టేక్,గామా అధ్వర్యంలో నిర్వహించిన అబాకస్,వేదిక్ గణిత,స్పెల్ బి రాష్ట్ర స్థాయి పోటీల్లో సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవ్వగా కే.మాన్ వీక్ మూడవ తరగతి విద్యార్థి,ఎం రితన్య ఐదో తరగతి విద్యార్థిని,ఎం సంచిత్ రెండవ తరగతి విద్యార్థి ఉత్తమ ప్రతిభకనబరిచి ఈనెల రెండవ తేదీ ఆదివారం హైదరాబాద్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ అబాకస్, స్పెల్ బి పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యత, ఆలోచన విధానం, గణితంపై మక్కువ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు




సుల్తానాబాద్,మార్చి 01 (జనంసాక్షి) : సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ, తల్లిదండ్రులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పాఠశాల సైన్స్ దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు అబ్బురపరిచే విధంగా ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శనలతో అందరిని మెప్పించారు. 1928 ఫిబ్రవరి 28లో సి.వి రామన్ ఎఫెక్ట్ అనే ప్రాజెక్ట్ కు నోబెల్ బహుమతి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ ప్రదర్శనలతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలు బయట పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## సైన్స్ తోనే మానవ మనుగడ

### సరస్వతి హైస్కూల్ హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్



**రామడుగు(జనంసాక్షి):** సైన్స్ తోనే మానవ మనుగడ సాధ్యమని సరస్వతి హైస్కూల్ హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో శనివారం నేషనల్ సైన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, టీచర్స్ సీవీ.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్య జీవితంలో సైన్స్ పాత్ర మరువలేనిదని, బయాలజీ, మ్యాథమేటిక్స్, ఫిజిక్స్ మాత్రమే సైన్స్ కాదని, సృష్టిలో ప్రతిదీ సైన్స్ తోనే ముడిపడి ఉందనే వాస్తవాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. ప్రకృతిలో జరుగుతున్న ప్రతి విషయం వెనుక శాస్త్రీయత దాగి ఉంటుందనేది పరిశీలన, ప్రయోగాల ద్వారానే నిరూపించవచ్చన్నారు. రామన్ ఎఫెక్ట్ భారతదేశానికి ఎంతో మంచి పేరును తీసుకువచ్చిందని, ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో చదివితే ఎన్నో కొత్త ఆవిష్కరణలకు బీజం పడుతుందన్నారు. నోబెల్ ప్రైజ్ సాధించిన రామన్ మన దేశానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థులు ప్రదర్శనకు ఉంచిన మోడల్స్ను పరిశీలించి ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందించిన 'కనకం' కుటుంబం..

**గోదావరిఖని, జనంసాక్షి:** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కానిపర్తి నర్సింగాపూర్ గ్రామంలో చాలా కష్టాల్లో ఉన్న కనకం రాజేందర్, తల్లిదండ్రులు, పిల్లలు వారి కుటుంబానికి కనకం కుటుంబం సంక్షేమ సంఘం నుండి రూ.5వేల ఆర్థిక సాయం కనకం కుటుంబం సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కనకం రమణయ్య చేతులమీదుగా కనకం రాజేందర్ కుటుంబానికి అందించారు.రాజేందర్ తల్లిదండ్రులు తీవ్ర మోకాళ్ల నొప్పులతో ఆరోగ్యం బాగాలేక అవస్థ పడుతున్నారు.రాజేందర్ ఇద్దరు కుమారులు తల్లిలేని అనాధలు కావడంతో కుటుంబ పరిస్థితిని తెలుసుకొని కనకం కుటుంబ సంక్షేమ సంఘం నుండి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కనకం కుటుంబం సలహాదారులు కనకం కనకయ్య, కనకం కుమార్, సంక్షేమ సంఘం కమిటీ మెంబర్లు కనకం సమ్మయ్య, కనకం తిరుపతి, కనకం శంకర్‌బాబు, కనకం శ్రీనివాస్, కనకం తిరుపతి, కనకం నరేష్, కనకం సుధాకర్, కనకం దేవస్వామి,కనకం విజయ్, కనకం కుటుంబం వ్యవస్థాపక అధ్యక్షులు కనకం రమణయ్య పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి నివారించాలి

**మంచినీటి సమస్యపై సింగరేణి జీఎం (సివిల్) పర్యటన..**



గోదావరిఖని, జనంసాక్షి: రానున్న వేసవి కాలంలో సింగరేణి ఆర్‌జీ-1,2,3 కాలనీల ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా సత్వర చర్యలు చేయడానికి కొత్తగూడెం నుండి జిఎం సివిల్ సూర్యనారాయణ పర్యటించి ఈ వేసవి కాలంలో తీసుకోవలసిన తగుచర్యలను సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గోదావరి నీటి ఎద్దడి సమస్య కారణంగా ఇతర పద్ధతులు ఉపయోగించుకొని వేసవి కాలములో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నాగేశ్వర్‌రావు, వసంత్‌కుమార్, ధనుంజయ్, రాజేంద్రకుమార్, ఇతర సివిల్ అధికారులు, సూపర్వైజర్స్ వెంట ఉన్నారు.

## యువతకు స్ఫూర్తి నరహరి ఐ ఏ ఎస్

**బీజేపీ నాయకురాలు సంధ్యారాణి**

రామగుండం, జనంసాక్షి: మధ్య ప్రదేశ్ ప్రభుత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీ గా పనిచేస్తున్న బసంతనగర్ కు చెందిన ఐఏఎస్ పరికిపండ్ల నరహరి. నేటి యువతకు ఎంతో స్ఫూర్తి వంతుడని. రామగుండం నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇంచార్జి కందుల సంధ్యారాణి అన్నారు. శనివారం నరహరి ఐఏఎస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని. ఆలయ పౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక తబితా అనాద ఆశ్రమంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సేవా కార్యక్రమంలో భాగంగా ఆశ్రమ విద్యార్థులకు రూ 10 వేయిల విలువైన నిత్యావసర వస్తువులు. రెండు క్వింటాల్ల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మిట్టపల్లి సతీష్. బోడకుంట సుభాష్. గుండబోయిన బుమయ్య. ఆలయ పౌండేషన్ సభ్యులు బొంకూరి మధు. తీట్ల రమేష్ బాబు. వెంకటేష్. కీర్తి నాగార్జున తదితరులు పాల్గొన్నారు



# కమిషనరేట్‌కు మూడు పోలీస్ జాగిలాలు

**- పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్..**

**గోదావరిఖని, జనంసాక్షి:** నేరాల నియంత్రణ.. నార్కోటిక్..ఎక్సప్లోసివ్ గుర్తింపులో పోలీస్ జాగీలాల పాత్ర చాలాకీలకమని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో ఏడాదిపాటు శిక్షణ పొందిన 24వ బ్యాచ్‌కి చెందిన జాగిలాలు శుక్రవారం పాసింగ్ అవుట్ (పాస్సింగ్ ఓట్ పరేడ్) పూర్తి చేసుకొని మూడు జాగిలాలు అందులో మూడు డాగ్స్ నార్కొటిక్ డాగ్ (జెస్సి) గంజాయి, మత్తు పదార్థాల గుర్తింపులో, స్నిపర్ డాగ్ (రైడర్) ఎక్స్‌ప్లోజివ్ గుర్తింపులో, ట్రాకర్ డాగ్ (ట్రైసన్) వివిధ రకాల నేరాలకు పాల్పడిన నిందితులను గుర్తించడంలో సంవత్సరకాలం శిక్షణ పొంది కమిషనరేట్‌కు రావడం జరిగింది.డాగ్స్..డాగ్స్ హాండ్లర్స్ శనివారం సీపీని మర్యాద పూర్వకంగా కలిశారు. సీపీ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో పోలీసులకు



జాగిలాలు ఎంతో సహకరిస్తాయని అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరం జరిగిన చోట పరిసరాల్లో వాసన చూసి నిందితులు, అనుమానితులను, నేరస్తులను త్వరగా గుర్తించడానికి జాగిలాలను ఉపయోగించడం జరుగుతుందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి పట్టుకోవడంలో మరియు ఎక్స్ప్లోజివ్స్, బాంబ్స్ ను గుర్తించిన విధంగానే డ్రగ్స్, గంజాయిని ట్రేస్ చేసేందుకు ఈ నార్కోటిక్ స్నిఫర్ డాగ్స్ కీలక పాత్ర ఉంటుందని సీపీ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సి.రాజు, ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఆర్ఐలు వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, సిసి హరిష్‌పాల్గొన్నారు.



## బాధ్యతల స్వీకరణ

**ఎడపల్లి (జనంసాక్షి ) :** ఎడపల్లి మండల విద్యాశాఖ అధికారిగా శివలింగ్ గాలప్ప శనివారం పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ అంజనేయులు, పిఆర్టీయు ఎడపల్లి మండల శాఖ అధ్యక్షులు సిహెచ్ సాయిరెడ్డి, జనరల్ సెక్రటరీ టీ గోవర్ధన్, మండల అసోసియేట్ అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బాలేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామరావు, సీనియర్ టీచర్ శ్రీ దత్తాత్రి, రామకృష్ణ, నిజాముద్దీన్, మనోజ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రవికుమార్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## పంట పొలాల పరిశీలన



బోధన్(జనంసాక్షి): సాలూర మండలంలోని సాలూర క్యాంప్ గ్రామంలో గల పంట పొలాలను శనివారం సాలూర మండల వ్యవసాయ శాఖ అధికారిని శ్వేత సందర్శించారు. కాలువ నీటి సరఫరా లేకపోవడంతో ఇప్పటివరకు పంటలు ఎండిపోలేదని, అయితే పరిస్థితి ఇలాగే కొనసాగితే పంటలు ఎండిపోయే అవకాశం ఉందన్నారు. దీనిని పరిష్కరించేందుకు నీటిపారుదల శాఖ పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టిందని అందువల్ల రైతులు ఎలాంటి భయాందోళన గురి కాకుండా డి-28 కాలువ ద్వారా సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని శ్వేత స్పష్టం చేశారు.



## ఏబిసిడి వర్గీకరణకు అమరుల త్యాగం గొప్పది

**చిగురుమామిడి (జనంసాక్షి):** ఎస్సీలలో ఏబిసిడి వర్గీకరణ కొరకు తమ ప్రాణాలను త్యాగం చేసిన వారి జ్ఞాపకార్థం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మార్చి ఒకటో తేదీన అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలో ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన వారి ఫోటోలకు నివాళులర్పించి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు, మాజీ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, నాయకులు బెజ్జంకి అంజయ్య, ఆది మల్లయ్య,రాంబాబు, బోయిని శ్రీనివాస్, జిల్లెల్ల నాంపల్లి, బోయిని సతీష్, ఉమేష్, సదానందం, కిష్టయ్య పాల్గొన్నారు.

## ప్రధాని మోదీకి పాలాభిషేకం

**సైదాపూర్ (జనంసాక్షి):** మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు దంచనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీకి పాలాభిషేకం చేశారు. మండల అధ్యక్షులు మాట్లాడుతూ దేశ ప్రధాని మన తెలంగాణ ప్రాంతంలోని వరంగల్ నగరానికి విమానాశ్రయం ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు ప్రకటన కోసం కృషి చేసిన కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ కుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుభాష వేణి కిరణ్, మునిపాల అశోక్, భరద్వాజ, పున్నం ప్రవీణ్, నిర్ల సతీష్, శ్రీనివాస్,సాగర్,ఆనంద్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .



## మాదిగ అమరవీరులకు నివాళులు

**రుద్రంగి మార్చి 1(జనంసాక్షి):**
రుద్రంగి మండల కేంద్రంలో శనివారం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశానుసరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగినది. గత 30 సంవత్సరాల నుండి జరుగుతున్న ఏబిసిడి వర్గీకరణ కొరకై ఉద్యమ సమయంలో నేలకొరిగిన మాదిగ అమరవీరులను స్మరిస్తూ వాళ్ల అంతిమ ఆశయం కొరకు న్యాయమైన వర్గీకరణ సాధించే వరకు పోరాడుదమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సింగరపు గంగరాజాం, గౌరవ అధ్యక్షులు దయ్యాల పెద్దులు, ప్రొఫెసర్ చెప్పాల సంజీవ్, దయల శ్రీనివాస్, సింగారపు రెడ్డి, అక్కన పెల్లి శ్రీనివాస్, రాగుట్ల నారాయణ, సింగారపు బాబు, ఒద్యారాపు ఆనంద్, రోమల అశోక్, దయ్యాల ప్రసాద్, సింగారపు గంగారం,ఒద్యారపు జలంధర్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి జిల్లా అధ్యక్షుడికి సన్మానం

**గంభీరావుపేట (జనంసాక్షి):** మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల నర్సయ్య ఆధ్వర్యంలో, నూతనంగా ఎన్నికైన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపిని నేడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ముదిరాజులకు మూడు జిల్లాల అధ్యక్ష పదవులు ఇచ్చిందని, ముదిరాజుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ముదిరాజులకు ఎల్లవేళలా బిజెపి పార్టీ అండగా ఉంటాది పేర్కొన్నారు. బిజెపి మండల అధ్యక్షులు గంట అశోక్ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు ఈరవేణి బాలయ్య రొడ్డపోచయ్య దండవేణి ప్రవీణ్ నాగారపు దేవేందర్ పిట్ల బాబు దండ వేణి లక్ష్మణ్ కర్నాల శ్రీనివాస్ ఇరవేణి లక్ష్మీనర్సయ్య పిట్ల బాలరాజు ఇరవేణి లక్ష్మయ్య మీనయ్య సంజీవ్ శ్రీశైలం దేవయ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు


## మహిళా సాధికారత..బాలికల రక్షణపై సదస్సు..



**గోదావరిఖని, జనంసాక్షి:** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గోదావరిఖని సప్తగిరికాలనీ ఎంజేపీ పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు.అలాగే మహిళా సాధికారత, బాలికల రక్షణ, విద్య, లింగ నిర్ధారణను నివారించేందుకే 'బేటీ బచావో..బేటీ పడావో' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, వాటిపై పనిచేస్తున్న చట్టాలు, టోల్ ఫ్రీ నెంబర్స్, మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అనే అంశాలపై అవగాహన కల్పించారు.మహిళలపై పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటిపై పని చేస్తున్న చట్టాలు, మహిళల కోసం పని చేసే సఖి (181) సెంటర్ సేవలు, వివాహ నమోదు చట్టం, సోషల్ మీడియా అవగాహన, లింగ సమానత్వం,టోల్ ఫ్రీ నెంబర్స్, బ్యాంకింగ్ ఉపయోగాలు, స్కాలర్షిప్స్, మాదకద్రవ్యాల గురించి అవగాహన,ఉన్నత విద్య మొదలైన అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఫైనాన్షియల్ లిట్రసి సంధ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రజిత, అధ్యాపక బృందం, ఫైనాన్షియల్ లిటరసీ సంధ్య, సోషల్ వర్కర్ శ్రీనివాస్, చైల్డ్ లైన్ సూపర్వైజర్ సంతోష్, కమ్యూనికేట్ ఎడ్యుకేటర్స్ శ్యామల పాల్గొన్నారు.

## మత్స్యకార సొసైటీల అభివృద్ధిపై అవగాహన

తంగళ్ళపల్లి(జనంసాక్షి):చిన్న లింగాపూర్ మత్స్యకార సొసైటీల అభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. .అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా మత్స్య శాఖ చైర్మన్ చొప్పరి రామచంద్రం, డైరెక్టర్ కునవేణి పర్శరాములు,మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తిరుపతిలను మత్స్య సహకార సంఘం,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రేగుల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. వివిధ గ్రామాల అధ్యక్షులు,కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, సభ్యులు,చిన్న లింగాపూర్ ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ అమరవీరులకు నివాళులు

**బోధన్, మార్చి 1 (జనంసాక్షి) :** బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ రాజకీయ పోరాట సమితి ఆధ్వర్యంలో మార్చి 1న మాదిగ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదిగ అమరుల చిత్రపటాలకు శనివారం పూలమాలలు వేసి మౌనం పాటించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు డల్లా సురేష్ మాదిగ మాట్లాడుతూ, గత 30 ఏళ్లుగా ఎస్సీలలోని ఉమ్మడి రిజర్వేషన్లను జనాభా నిష్పత్తి ప్రకారం పంపిణీ చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమించడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకునే క్రమంలో ఉద్యమ పోరాటంలో కొంతమంది ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకుల దాడుల్లో అమరుల అవడం జరిగిందని, గత ప్రభుత్వ పాలకులపై ఒత్తిడి చేసే క్రమంలో గాంధీభవన్ దగ్ధం చేసిన ఘటనలో నలుగురు యువ నాయకులు పొన్నాల సురేందర్ మాదిగ , దామోదర్ మాదిగ, తెల్లపల్లి రవి మాదిగ నాయకత్వంలో అమరులైనారన్నారు. కెసిఆర్ ప్రభుత్వంపై ఉద్యమించడంలో భాగంగా భారతి మాదిగ, రాజ ఎల్లన్న మాదిగ అమరులైనారని ఈ విధంగా ఎస్సీ వర్గీకరణ సాధన కోసం వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమంలో వారు మరణిస్తూ ఉద్యమాన్ని బతికిస్తూ నేటి వరకు కొనసాగించడానికి కారకులైన అమరులను స్మరించుకోవడం యావత్ మాదిగ జాతి యొక్క బాధ్యత అన్నారు. గత 20 ఏళ్లుగా మార్చి 1న మాదిగ అమరులను స్మరించుకోవడంలో భాగంగా మాదిగ అమరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, గత సంవత్సరం ఆగస్టు 1న కేంద్ర ప్రభుత్వం చొరవతో సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణ అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు రాష్ట్రాలకు అప్పగించడం ద్వారా మాకు మంచి అవకాశం వచ్చిందన్నారు. మాదిగల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధించి పెడుతుందని చెప్పి వర్గీకరణ అమలుకై మంత్రుల సబ్ కమిటీ ఏర్పాటుచేసి ఎస్సీ వర్గీకరణకై ఏకసభ్య కమిషన్ను నియమించి వాటి నివేదికల ఆధారంగా సీఎం రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 7న అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందని దాంతో 90 శాతం ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగిందన్నారు. మార్చ్ 10 లోపు పూర్తిస్థాయిలో వర్గీకరణను అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరుతూ అదే సమయంలో మాదిగ అమరుల కుటుంబాలను కూడా ఆదుకోవాలని మాదిగ అమరుల ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తూ, ఆర్థికంగా ఆదుకోవాలని, వారికి సొంత పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.



ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు డల్లా సురేష్ మాదిగ, బోధన్ నియోజకవర్గం ఇంచార్జ్ కనిగేకర్ గంగాధర్ మాదిగ, మోచి సంఘం నాయకులు సింధి శంకర్, బోధన్ ఎమ్మార్పీఎస్ నాయకులు రెడ్డి వెంకటేష్ మాదిగ, మేతరి సాయికుమార్, అశోక్ మాదిగ, రాకాసిపేట్ సాయి, పులి అభినయ్, శేఖర్, మోహన్ రావు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## పారమిత వరల్డ్ స్కూల్లో ఘనంగా సైన్స్ డే

**కరీంనగర్ బ్యూరో, మార్చి 02 (జనంసాక్షి) :** కరీంనగర్ పట్టణం అలుగునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్లో విద్యార్థులు ఘనంగా సైన్స్ డే వేడుకలు జరుపుకున్నారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం .శ్రీకర్ సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలలకు చెందిన 6,7, 8, 9,10 తరగతుల విద్యార్థులు నైట్రోజన్ డయాక్సైడ్ వాయువు, మూత్రపిండాల వర్కింగ్ మోడల్, డైనమో మొదలగు భౌతిక, రసాయనిక, జీవ శాస్త్ర ప్రయోగాలు చేస్తుంటే పలువురు ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రాజెక్టు ఆధారిత అభ్యసన సంబంధించి వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పారమిత, ఎక్స్‌ప్లోరిక పాఠశాలల చైర్మన్ డా.ఇ. ప్రసాదరావు మాట్లాడుతూ... ఇలాంటి సృజనాత్మక సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులు సంవత్సరమంతా చేసిన పనిని ప్రదర్శించడానికి అవకాశం కల్పించే ఒక్కన




వేదిక అని, ఇది విద్యార్థులలో ప్రేరణ కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు ఎం.ప్రసాద్, ప్రిన్సిపాల్ ఏం. శ్రీకర్, సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు కె.శ్రీనివాస్, కె.వెంకటేష్, ఎస్.వీ.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బీర మల్లయ్య పై దాడిని ఖండిస్తున్నాం

**◆ యాదవ సంఘం రాయికల్ మండల అధ్యక్షులు వాసరి రవి యాదవ్**



**రాయికల్, మార్చి1 (జనంసాక్షి):** రాయికల్ మండలంలోని రామారావు పల్లెకు చెందిన మాజీ సర్పంచ్ బీర మల్లయ్య పై శుక్రవారం సాయంత్రం ఊరి పొలిమేరులో బ్రిడ్జి వద్ద ముగ్గురు గుర్తు తెలియని దుండగులు దాడి చేయడం శోచనీయమని,అట్టి దాడిని రాయికల్ మండల యాదవ సంఘం ఖండిస్తున్నదని మండలం శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసరి రవి యాదవ్, లాల్ చావ్లా రాజేశ్ యాదవ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.అట్టి గుర్తు తెలియని వ్యక్తులను, దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైనవి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రెబ్బాస్ మల్లయ్య యాదవ్, దంటిక రాజేశం యాదవ్,ఆసరి మల్లేష్ యాదవ్,గడ్డం మల్లారెడ్డి యాదవ్, కొమురయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## డి28 కెనాల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**బోధన్, మార్చి 1 (జనంసాక్షి) :** సాలూర మండలం సాలూరు క్యాంపు పరిధిలోని డి28 కెనాల్‌ను శనివారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. పంట పొలాలకు సాగునీరు అందకపోవడంతో సాలూరు క్యాంప్ రైతులు ఇరిగేషన్ అధికారులను నిర్బంధించిన విషయం తెలిసిందే. ఈ విషయంలో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నిన్న ఇరిగేషన్ అధికారులను గ్రామానికి పోలీసు అధికారుల సహాయంతో పంపించడంతోపాటు రైతుల సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దానితో అధికారులు రైతుల ను సముదాయించడంతో పాటు నిజాంసాగర్ నీటిని మరికొన్ని రోజుల పాటు విడుదల చేసే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అయినప్పటికీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్వయంగా సాలూరు క్యాంపు గ్రామంలోని డి 28 కెనాల్ ను పరిశీలించిన తో పాటు రైతుల తో ముచ్చటించారు. రైతులు ఎలాంటి భయాందోళనకు కాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు సాగర్ నీరు చివరి ఆయకట్టు వరకు అందించే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వివరించారు. ఎమ్మెల్యే వెంట గడుగు గంగాధర్, బోధన్ కాంగ్రెస్ నాయకులు అల్లె రమేష్, నాగేశ్వర రావు, మందర్న రవి, సుందర్ రాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్, ఇరిగేషన్ అధికారులు, సాలూరు క్యాంప్ రైతులు ఉన్నారు.



## బోధన్ మారుతి మందిరంలో ప్రారంభమైన హనుమన్ దీక్షలు

**బోధన్, మార్చి 1 (జనంసాక్షి) :** బోధన్ శ్రీ మారుతి మందిరం మార్గశిర మాస హనుమాన్ మండల దీక్ష శనివారం ప్రారంభమైంది. ఈరోజు బోధన్ మారుతి మందిరంలో మాల ధారణ 41 రోజుల దీక్షను గావించి చైత్ర పూర్ణిమ హనుమాన్ జన్మ ఉత్సవం వరకు దీక్షను సాగిస్తారు. హనుమాన్ జన్మ ఉత్సవ తదుపరి రోజున మాల విసర్జన గావిస్తారు ఈ సందర్భంగా మన మారుతి మందిరంలో గురుస్వాములు, కన్య స్వాములు మాలను ధరించారు. మాల ధారణ మందిర ప్రధానార్చకులు. ప్రవీణ్ కుమార్ శర్మ మాల ధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చందు, గురుస్వామి విజయ, గురుస్వామి కన్నయ్య, ఆలయ చైర్మన్ గుండెడి శంకర్, బోదు శేఖర్ భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమము దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ రాములు పర్యవేక్షణలో నిర్వహించారు.



## వైభవంగా శివపార్వతుల రథోత్సవం

**◆ ఓం నమశ్శివాయ అని స్మరిస్తూ రథాన్ని లాగిన భక్తులు ◆ భారీగా తరలివచ్చిన భక్తులు**

**రాయికల్,మార్చి1 (జనంసాక్షి):** రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో శనివారం రోజున శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో గత మూడు రోజులు మహాశివరాత్రి వేడుకలు మూగిసాయి రథం ముందు ఉత్సవ విగ్రహాల నుంచి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు పురోహితులు అంగడి భువనేశ్వర్, అంగడి పరమేశ్వర్, గురులింగ మఠం వినయ్ కుమార్, గురు లింగమఠం విక్రమ్, లు వేదమంత్రాలు చదువగా మంగళ వాయిద్యాలు, డప్పు చప్పులతో చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులు ఓం నమశ్శివాయ అని స్మరిస్తూ రథాన్ని లాగుతూ రథోత్సవం గ్రామంలోని పురవీధుల గుండా గ్రామస్తులకు దర్శనమిచ్చి శ్రీ రాజరాజేశ్వర ఆలయానికి తీసుకొచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ లైశెట్టి శేఖర్,తాజా మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ బాలే చంద్రశేఖర్, ఫాక్స్ చైర్మన్ రాజలింగం, జగిత్యాల రూరల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిట్యాల భూమయ్య, నామని లక్ష్మీ నరసయ్య,సుమన్, శేఖర్ ప్రసాద్, శ్రీను, వేణు రావు, రేండ్ల రాజం, గొడ్డన్నరా జగోపాల్, పరమేశ్వర్, వేల్పుల ప్రవీణ్, సుతారి రోజా, వేముల సతీష్, మిట్టపల్లి రాజేందర్, బంగ్లా రాజం, గంగరాజం, రాములు, నీలి రెడ్డి, పల్లె రాములు, రాయికల్ పట్టణ



మాజీ కౌన్సిలర్ తురక శ్రీధర్ రెడ్డి,బర్కం మల్లేష్,ఆలయ కమిటీ, ఎంబారి వెంకట్ రెడ్డి, కారోబార్ రాజేందర్, హనుమాన్ భజన మండలి భక్తులు, అన్నదాన కమిటీ సభ్యులు గ్రామస్తులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న డా.భోగ శ్రావణి

**రాయికల్, మార్చి 1(జనంసాక్షి):** మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు రాయికల్ మండల్ అల్లీపూర్ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డా.బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆకుల మహేష్, రాజగోపాల్, ఎర్రవేణి రవి,నాగరాజు, తిరుపతి నాయక్, గెల్లే రమేష్, మనీష్, భూమేష్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.





# ఘనంగా పది విద్యార్థుల వీడ్కోలు సమావేశం

◆ ఆటపాటలతో అలరించిన విద్యార్థుల నృత్యాలు



**ముత్తారం, మార్చి 01(జనంసాక్షి) :** ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశాము చదువులమ్మ చెట్టు నీడలో వీడలేమంటూ, వీడిపోమంటూ స్టూడెంట్ నంబర్ వన్ సినీమా తరహాలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు తొమ్మిదో తరగతి విద్యార్థులు ముత్తారం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం వేడుకలా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రదానోపాధ్యాయులు నారాయణ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడతూ పట్టుదలతో చదివి ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యార్థులు ఈ స్కూల్ నుంచి వెళ్తూ ఉంటారని ఎంతోమంది ఉత్తీర్ణత సాధించి మంచి మార్కులతో మంచి ర్యాంకులు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు అందరూ పరీక్షలన్నీ ముగించుకొని వారు వెళుతున్నప్పుడు తమకు చాలా బాధగా ఉంటుందని విద్యార్థుల మీద వారి ప్రేమను వ్యక్తపరిచారు. అలాగనే విద్యార్థులు వారి ఉపాధ్యాయులపై ఎంతో కాలం నడిచిన ఈ అనుబంధాన్ని మరవలేక పోతున్నామని ఎంత స్థాయికి వెళ్లిన తమ గురువుల్ని గుర్తుపెట్టుకుని గురువులను తల ఎత్తుకునే విధంగా గొప్ప స్థాయికి వెళ్తామని విద్యార్థులు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలకు మంచి పునాది ఇవ్వడంలో100 శాతం కృషి చేశామని వారు గొప్ప స్థాయికి ఎదిగి తమ పేరుని నిలబెట్టాలని వారి ఆశ భావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, సునీల్ రెడ్డి, విజయ్ కుమార్, కమలాకర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులను కించపరచలేదు జరిగిన ఘటనకు చింతిస్తున్నాం

◆ మాజీ జడ్పీటిసి గీకురు రవీందర్ ముదిరాజులకు క్షమాపణ చెప్పాలి

◆ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ ముదిరాజు



**చిగురుమామిడి, మార్చి 1(జనంసాక్షి) :** చిగురుమామిడి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ ముదిరాజు మాట్లాడుతూ ఫిబ్రవరి 27వ తేదీన జరిగిన ఎమ్మెల్సీ ఎలక్షన్లో మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ నాయకుడు గీకురు రవీందర్‌కు సంబంధించిన నంబర్ ప్లేట్ లేని కారులో కాంగ్రెస్ నాయకులు డబ్బులు పంచుతుండగా బీజేపీ కార్యకర్తలు మరియు నాయకులు గుర్తించి పోలీసులకు పట్టించే క్రమంలో అక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు పారిపోవడం జరిగిందని, కారు డిక్కీ ఓపెన్ చేయగా కాంగ్రెస్ సంబంధించిన కరపత్రాలు మరియు వేరు వేరు నంబర్ ప్లేట్లను గుర్తించి మీడియా మిత్రులకు చూపించే క్రమంలో ముదిరాజు కండువాలు కింద కింద పడిన విషయం వాస్తవమేనని, దానికి కొంతమంది ఆరోపించినట్టుగా ముదిరాజులను కించపరచాలని ఉద్దేశం భారతీయ జనతా పార్టీ గాని, నాయకులకు లేదని జరిగిన పొరపాటుకు పార్టీ మండల శాఖ తరపున విచారం వ్యక్తం చేస్తున్నామని పొన్నం శ్రీనివాస్ తెలిపారు. చిగురుమామిడి మండలంలో ఉన్నటువంటి ముదిరాజులు, సంఘం పెద్దలు గొప్ప మనసుతో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో, ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ, గతంలో రాజ్యాంగబద్ధంగా ప్రజాప్రతినిధులుగా గెలుపొంది, రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతూ ఉద్దేశపూర్వకంగా ముదిరాజ్ కండవాలను నంబర్ ప్లేట్ లేని కార్లో పెట్టి ముదిరాజుల ఆత్మ గౌరవాన్ని మంట కలిపే విధంగా వ్యవహరించినటువంటి వ్యక్తి ముందుగా చిగురుమామిడి ముదిరాజ్ జాతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తన వ్యక్తిగత సమస్యను ముదిరాజు కులంకు ఆపాదిస్తూ వారిని రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నటువంటి కులద్రోహి మాటలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు మత్స్యశాఖ చేపల పెంపకం, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 250 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, అంతేకాకుండా ముదిరాజు కులానికి పెద్ద పీట వేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్, నాయకులు చెరుకు రాజయ్య ముదిరాజు, మల్లం సతీష్ ముదిరాజు, గుళ్ళ సాయికృష్ణ ముదిరాజు, పెసరి హరీష్ ముదిరాజు, గందె చిరంజీవి ముదిరాజు ,బొల్లి సాయి ముదిరాజు, గర్దాసు సతీష్, బుధార్థి మహేందర్, సందేవేని బాలయ్య, దొంత కరుణాకర్, ముదిగిరి రాజు, సద్దెంకి అనిల్, నాగార్జున, పైడిపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ -2 ఏరియాలో 99శాతం బొగ్గు ఉత్పత్తి

◆ వివరాలు వెల్లడించిన ఏరియా జిఎం బి.వెంకటయ్య




**యైటింక్లయిన్ కాలనీ మార్చి 01 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా సంబందించిన ఉత్పత్తి, ఉత్పాదకత, ఓవర్ బర్డన్ వెలికితీత, రవాణా వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య వెల్లడించారు. శనివారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరేన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి మాసానికి సంబంధించి నిర్దేశించిన బొగ్గు ఉత్పతి లక్ష్యాలలో 10,47,700 టన్నులకుగాను 10,35,179 టన్నులు 99 శాతం, ఓబీ వెలికితీతలో 57,00,000 క్యుబిక్ మీటర్లగాను 53, 49,226 క్యూభిక్ మీటర్లతో 94శాతంఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ నెలలో ఓసిపి-3 సిహెచ్ పి నుండి 7,39,584 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరములో 87,80,000 టన్నులకు గాను 82,94,711 టన్నులు (94శాతం) బొగ్గు ఉత్పతి లక్ష్యాలను సాధించడం జరిగిందని, రాబోయే నెల రోజుల్లో వంద శాతం ఉత్పత్తి సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. అలాగే ఏరియాలో ఉద్యోగుల, పరిసర గ్రామాలకు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజినీర్ నరసింహారావు, ఎస్ఓటు జిఎం మాలోత్ రాముడు, డిజిఎం (పర్సనల్), ఎస్.అనిల్ కుమార్, డీజీఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం (ఐఈడీ) మురళీకృష్ణ, డిజిఎం (సివిల్) ధనుంజయ, డీజీఎం (ఫైనాన్స్) వెంకట రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణిలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 01 (జనంసాక్షి) :** పట్టణములోని శ్రీవాణీ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. విద్యార్థులు ఈ సైన్స్ ప్రదర్శనలో సాంకేతిక పర్యావరణ పరిరక్షణ, సౌరశక్తి, వాక్యూమ్ క్లినర్, చేపల పెంపకం, విటమిన్, ఎ,బీ ,సీ శరీర నిర్మాణ, మ్యాథ్స్ తదితర విభిన్న అంశాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈసీ మెంబర్ టీ.రాజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరు సైన్స్ పట్ల మరింత అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్ కుమార్, హెచ్ఎం మానస, ఉపాధ్యాయులు అశోక్, సాయిప్రసన్న, డి. శైలజ పాల్గొన్నారు.

# వేసవికాలంలో మొక్కలు ఎండిపోకుండా చూసుకోవాలి




**నాగిరెడ్డిపేట,మార్చి 1(జనంసాక్షి) :** మండలంలోని బంజర తండ గ్రామపంచాయతీ నర్సరీని, పల్లె ప్రకృతి వనంను ఎంపీడీవో ప్రభాకర్ చారి సందర్శించి పరిశీలించారు. అలాగే జిపి రికార్డులను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రభాకర్ చారి మాట్లాడుతూ వేసవికాలం సందర్భంగా పల్లె ప్రకృతి వనం,నర్సరీలలో ఉన్న మొక్కలు ఎండిపోకుండా చూసుకొని ఉదయం సాయంత్రం వేళలో నీటిని అందించాలని మొక్కల సంరక్షణ సక్రమంగా చేపట్టాలని నర్సరీ నిర్వాహకులకు,గ్రామ కార్యదర్శికి సూచించారు. అలాగే గ్రామ కార్యదర్శి గ్రామస్తులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ గ్రామంలో నీటి సమస్య లేకుండా చూసుకోవాలని,గ్రామంలో ఉపాధి హామీ పనులు చేపట్టి వంద రోజులు పని కల్పించి జీవన ఉపాధికి తోడ్పడాలని,ఎక్కువ సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు హాజరయ్యాల చూడాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి మమతకు సూచించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి మమత ఉన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు తన వంతు సహాయం



**గాంధారి, మార్చి1 (జనంసాక్షి) :** మండలం గౌరారం కలాన్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఇటీవల ఉద్యోగం సాధించినటువంటి స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ఎం.పెంటయ్య గారు ప్యాడ్స్ , పేన్స్‌ను గాంధారి మండల ఎం.ఈ.ఓ శ్రీహరి, చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెంటయ్య, మాట్లాడుతూ.. ఈ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు చాలామంది నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారికి ఏదో చేయాలని తన వంతు సహాయంగా ప్యాడ్స్, పెన్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం, పాల్గొని విద్యార్థులు మంచిగా చదివి పదో తరగతి పరీక్షలో మంచి మార్కులతో పాస్ కావాలని తెలియజేయడం జరిగింది. పెంటయ్యకు గ్రామ పెద్దలు ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# గోపాల్పేట్లో వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం

◆ కార్యక్రమంలో పాల్గొన్న తొగిట పీఠాధిపతి మాధవ నంద సరస్వతి





**నాగిరెడ్డిపేట,మార్చి 1 (జనంసాక్షి) :** మండలములోని గోపాల్ పేట గ్రామంలో వేణుగోపాలస్వామి ఆలయంలో తొగిటె పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో వేద పండితులు రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా వేణుగోపాలస్వామి పల్లకి సేవను ఊరేగించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. భక్తులను ఉద్దేశించి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని అన్నారు. ప్రతి పని భగవంతునిపై విశ్వాసంతో చేయాలన్నారు. అనంతరం పీఠాధిపతి మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఆలయం నిర్మాణం శాస్త్ర పిరితంగా జరగాలని అయ్యప్ప భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీలో అక్రమాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ఆర్మూర్, మార్చి 1 (జనంసాక్షి):** పేర్కిట్ సొసైటీలో అక్రమాలు చేసిన వారిపై జిల్లా కలెక్టర్ స్పందించి సత్వరమే చర్యలు తీసుకోవాలని సొసైటీ డైరెక్టర్లు ఏలియా రెడ్డి,మానేటి లింబాద్రి,మూడు అశోక్ తెలిపారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని సొసైటీ కార్యాలయంలో వారు మాట్లాడారు. సొసైటీలో అక్రమాలు జరిగిన విషయం వాస్తవమని అధికారులు సత్యనారాయణ నివేదికను పంపారన్నారు. సొసైటీ మాజీ కార్యదర్శి గౌస్ మొహినుద్దీన్ తో పాటు సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పెర్కిట్ సొసైటీలో యూరియా లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నట్లు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి విన్నవించగానే 400 యూరియా బస్తాలు పంపించారన్నారు. సొసైటీకి యూరియా,పొటాష్ బస్తాలు పంపించడానికి సహకరించిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# భార్యను హతమార్చి భర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి1 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నిజాం సాగర్ చౌరస్తా సమీపంలో ఉన్న సులబ్ కాంప్లెక్స్‌లో పనిచేస్తున్న మోసారపు నర్సింలు అనే వ్యక్తి, అతని భార్య అయిన మహేశ్వరి ని కత్తితో పొడిచి అతను ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు, వారిద్దరి మధ్యలో ఉన్న గొడవలను మనసులో ఉంచుకొని, పదునైన కత్తితో కడుపులో మరియు మెడ పైన పొడిచి చంపివేసి, ఆ తర్వాత అతను కూడా అదే కత్తితో పొడుచుకొని చావడానికి ప్రయత్నించినాడని, ఈ విషయంలో తగు చర్య తీసుకోవాల్సిందిగా మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఇచ్చినటువంటి దరఖాస్తు మీద కేసు నమోదు చేయడం జరిగింది. చనిపోయిన మహేశ్వరి వయసు సుమారు 45 సంవత్సరాలుగా ఉండి, కామారెడ్డిలో ఒక హెూటల్ నందు లేబర్ గా పనిచేస్తున్నట్టుగా తెలిసింది. హత్య చేసి ఆపై ఆత్మహత్యకు ప్రయత్నం చేసిన నరసింహులునీ తదుపరి మెరుగైన చికిత్స కై నిజామాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి ,చికిత్స చేయించడం జరుగుతుంది. ఇట్టి కేసు నందు విచారణ ప్రారంభించి, ఆధారాలు సేకరించి, మృతురాలి బంధువుల గురించి, వారు వచ్చేంత వరకై ఆమె యొక్క మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్‌లో భద్రపరచడం జరిగింది.సంఘటన స్థలాన్ని కా మారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి, పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి పరిశీ లించారు.



# పట్టుదల ఏకాగ్రత ఆత్మవిశ్వాసం విజయానికి సోపానాలు

**తాడ్వాయి,(జనంసాక్షి) :** మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలోహెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలోని కృష్ణాజివాడి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు విజయ స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు శ్రీధర్ రావు, సంతోష్, రాజులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, చదివేటప్పుడు ఏకాగ్రతతో చదివి పట్టుదలతో ప్రయత్నిస్తే ఉన్నత స్థాయికి చేరవచ్చని సూచించారు. మన చుట్టూ ఎంతోమంది ఉన్నతులుగా మారారు అని వారిలో గ్రామానికి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి గారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. తర్వాత సంస్థ ప్రతినిధి కృష్ణకర్ రావు మాట్లాడుతూ పదవ తరగతి తర్వాత ఉన్న విజయ అవకాశాలను విద్య, ఉద్యోగ అవకాశాలను సవివరంగా తెలపడం జరిగింది. అనేకమైన నూతన కోర్సులు పదవ తరగతి తర్వాత, ఇంటర్మీడియట్ తర్వాత ఉంటాయని వాటి గురించి తెలుసుకొని అనుకున్న లక్ష్యాన్ని చేరాలని, తర్వాత అందరికీ సహాయ పడాలని తెలిపారు. ప్రతి విద్యార్థి అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, ఎవరి విద్య అయిన డబ్బులు లేకుండా మధ్యలో ఆగిపోతే ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం పోలీస్ శ్రీధర్ రావు గారి ఆర్థిక సహాయంతో విద్యార్థులకు పరీక్ష కిట్లను బహుమతులుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెచ్ఎం నివేదిత ప్రతినిధులు శ్రీధర్ రావు సంతోష్ కుమార్ రాజు సంతోష్ కృష్ణకర్ రావు ఉపాధ్యాయులు హేమంత్ కుమార్, కేజే రమేష్, గిరి, శ్వేత, శ్రీహరి, వాణి శ్రీ, సరిత మరియు గ్రామస్తులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.



# యూరియా ఉత్పత్తిని ప్రకటించిన ఆర్ఎఫ్ సిఎల్ సీజీఎం ఉదయ్ రాజహంస

**గోదావరిఖని, (జనంసాక్షి) :** రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారంలో జనవరి- 2025 ఉత్పత్తులను యాజమాన్యం ప్రకటించింది. దేశంలో ఎరువుల కొరతను తీర్చేందుకు కేంద్ర ,రాష్ట్ర భాగస్వామ్యంతో రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారాన్ని ప్రారంభించారు. 2021 మార్చ్ 22న కర్మాగారంలో పూర్తిస్థాయిలో ఉత్పత్తులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ప్లాంట్లో ఉత్పత్తి అయిన (నీమ్ కోటెడ్ ) యూరియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర,తమిళనాడు, ఛత్తీస్‌గఢ్,మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నాము. జనవరి- 2025లో కర్మాగారం 110604.33 మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేసాము. ఇందులో తెలంగాణకు 54555.30 మెట్రిక్ టన్నులు, ఆంధ్ర ప్రదేశ్‌కు 30377.25 మెట్రిక్ టన్నులు, కర్ణాటకకు 8734. 68 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రకు 2623. 59 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్ గఢ్‌కు 5643.72 మెట్రిక్ టన్నులు, తమిళనాడు కు 8669.79 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసాము. ఈ సందర్భంగా, సంస్థ పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని, 1106 04.33 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించటంలో కీలక పాత్ర పోషిం చిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు ఆర్ఎఫ్‌సిఎల్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి అభినందనలు తెలిపారు. అలాగే సంస్థకు మద్దతుగా ఉన్న రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి, కేంద్ర ఎరువులు, రసాయానాలు మంత్రిత్వ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరాలి

- జుక్కల్ యూత్ ఫోరం సభ్యులు

**బిచ్కుంద, మార్చి (జనంసాక్షి) :** విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని జుక్కల్ యూత్ ఫోరం సభ్యులు ఆకాంక్షించారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని జుక్కల్ యూత్ ఫోరం ఆధ్వర్యంలో జుక్కల్ మండలం హంగర్గ గ్రామంలో శనివారం నాడు ప్రభుత్వ పాఠశాలలో గల విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామ్ ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుండే కోరుకున్న లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని నేరవేర్చినప్పుడే మంచి జీవితం, భవిష్యత్తు ఏర్పడుతుందని తెలియజేశారు. చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనుబరిచిన పిల్లలను గుర్తించి వారికి ప్రోత్సాహక పురస్కారాలు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సభ్యులు బిరాదార్ మారుతి, సాయికర్ణ జాదవ్, శుభం, అయిల్వార్ మారుతి, శ్రీనివాస గౌడ్, సునీల్, శంకర్,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# 25వ సారి రక్తదానం చేయడం అభినందనీయం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 1 (జనంసాక్షి) :**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న నర్సింగరావు కు ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలును సంప్రదించడంతో భిక్కనూర్ మండలం లక్ష్మీ దేవునిపల్లి గ్రామానికి చెందిన బద్దం నిశాంత్ రెడ్డికి సమాచారం అందించగా ఆయన మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి 25వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్,లు మాట్లాడుతూ ప్రపంచంలో డబ్బుతో కొనలేనిది, డబ్బుతో పొందలేనిది కేవలం రక్తం మాత్రమేనని,ఎంత డబ్బు ఉన్నా సకాలంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తదానానికి ముందుకు వస్తూ,ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేస్తున్న బద్దం నిశాంత్ రెడ్డికి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.



# గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న డిఎల్పిఓ

**నాగిరెడ్డిపేట్, మార్చి 1 (జనంసాక్షి) :**మండలంలోని తాండూర్ గ్రామంలో పారిశుద్ధ పనులు నర్సరీ మరియు పాఠశాలలో జరిగిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఎల్లారెడ్డి డిఎల్పిఓ సురేందర్ వీక్షించా రు.అలాగే తాండూర్ త్రిలింగేశ్వర టెంపుల్ వద్ద జరుగుతున్న పరిశుద్ధ పనులను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా డిఎల్పిఓ సురేందర్ గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య, పారిశుద్ధ పనులు,మురికి కాల్వల శుభ్రం,పంచాయతీ కార్యద ర్శి సమయనుసారం పాటిస్తూ అందుబాటులో ఉంటుండ లేదా అని అడిగి తెలుసుకున్నారు.అలాగే ఏ సమస్యలున్న కార్యదర్శి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మరియు త్రిలింగేశ్వర టెంపుల్ వద్ద జాతర అయ్యేంతవరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ పరిరక్షణ సదస్సును విజయవంతం చేయండి

- తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న

**గోదావరిఖని, (జనంసాక్షి):** ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మార్చి 2న గోదావరిఖని ప్రెస్ క్లబ్లో జరిగే రాజ్యాంగ పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ పాలకులు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతూ భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో ఉన్నారని ఆరోపించారు భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, రాజ్యాంగ విలువలను ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు మేధావులు, బుద్ధి జీవులు, విద్యావంతులు, విద్యార్థులు యువకులు, కార్మికులు కర్షకులు అందరూ ఏకమై రాజ్యాంగ రక్షణకు కంకణ బద్దులు కావలసిన అవసరం ఉందన్నారు. కనుక రాజ్యాంగ పరిరక్షణ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని కావున అధిక సంఖ్యలో ప్రజా సంఘాల నాయకులు వామపక్ష సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు మహిళలు మేధావులు బుద్ధి జీవులు విద్యార్థులు యువకులు కార్మికులు కర్షకులు రైతులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# అంగరంగ వైభవంగా ఇందూర్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

- ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్ సేవలు ప్రశంసనీయం

**బోధన్, మార్చి 1 (జనంసాక్షి) :** బోధన్ పట్టణ శివారులోని ఇందూర్ మోడల్ పాంశాల 23 వసంతాల వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగాయి. కార్పొరేట్ కళాశాలకు ధీటుగా పాఠశాల ఆవరణలో వేసిన సెట్ ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంది. ఈ మేరకు వక్తలు మాట్లాడుతూ, బోధన్ డివిజన్ పరిధిలో సామాన్య పాఠశాలగా ప్రారంభించి నేడు ఎంతో మంది విద్యార్థులకు బంగారు బాటలు వేసి నేడు ప్రయివేటు స్కూల్స్ అండ్ కళాశాలల జిల్లా అధ్యక్షులుగా ఎదిగిన కొడాలి కిషోర్ సేవలు ప్రశంసనీయమైన కొనియాడారు. మృదు స్వభావిగా, విద్యార్థుల తల్లిదండ్రుల సాధక బాధలను అర్థం చేసుకొని వారితో మమేకమై పాఠశాలను నడిపించడం ఎంతో అభినందనీయమన్నారు. మునుముందు సైతం విద్యార్థుల, వారి తల్లిదండ్రుల, డివిజన్ పరిధిలోని అన్ని సామాజిక వర్గంతో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చేసిన డ్యాన్స్ కార్యక్రమాలు ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇందూర్ మోడల్ పాఠశాల కరస్పాండెంట్, జిల్లా ట్రస్మా అధ్య క్షులు కొడాలి కిషోర్, మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, కృష్ణ రావ్, కొడాలి వినయ్ కృష్ణ, కొడాలి లావణ్య లక్ష్మి, సుధారాణి, స్వాతి, రామారావ్, నరసింహ రెడ్డి, లయోల సురేష్, విజేత రమణ రెడ్డి, వివేకానంద హరికృష్ణ, రాజు, శ్యాంసుందర్, రాజేశ్వర్, సాంబి రెడ్డి, మిమ్స్ రాజు, మాధవి సురేష్ గౌడ్, రాజే శ్వర్ గౌడ్, లయన్స్ బసవేశ్వర్ రావ్, కరటూరి సూర్య నారాయణ, సూరబ త్తుని శ్రీనివాస్ రావ్, విద్యావికాస్ శ్రీనివాస్ రావు, విద్యా ర్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



